"వైదేహీ" అంటూ తాపీగావచ్చి కూర్చుని కబుర్లు మొదలెట్టింది సాధ్వీమణి.

'తల్లీ, నీకు ఈ సాయం సమయంలోనే కావల్సి వచ్చాను. ఏం నీ మొగుడు ఇంగ్లీషు సినిమాకి వెళ్లాడా' అను కుంటూ లోలోపల పళ్ళు కొరుక్కుంది. సాధ్వీమణికి ఇంగ్లీషు సినిమాలంటే వళ్ళుమంట. చస్తే చూడదు. భర్తనీ చూడ నివ్వదు. అయితే ఆనందమూర్తి అప్పుడప్పుడూ భార్యకి మస్కాయిచ్చి ఇంగ్లీషు సినిమాచూసి వస్తూనే వుంటాడు. 'టిక్కు కుదిరింది' అనుకుని లోలోపల సంతోషంగా వుంది వైదేహికి.

ఇద్దరి కబుర్లూ సినిమాలూ సీరియల్సూ చుట్టి పాండు రంగమూర్తి మీదికి తిరిగాయి. సాధ్వీమణి యింక పాండు రంగమూర్తిని పొగడటం మొదలెట్టింది.

"ఆయన చాలా మంచివాడు వైదేహీ. మల్టీపర్పస్ ప్రాజెక్టులా నానాగుణ సంపన్నుడు. అంటే దోబీ 'దర్జీ' టీబీ అన్నిటా ఆయన చెయ్యి అమోఘం. పైగా వంటలూ పిండివంటలూ ఎంతబాగా చేస్తాడని! అబ్బ చెప్పలేను. ఆయన చేతిలో అమృతమే వుంది. ఆదివారాలు మేమిద్దరం 'గెస్టు' లుగా వెడుతూవుంటాం. ఆయనకి అదేమిటో వంటలో కొత్త కొత్త ప్రయోగాలు చేసి స్నేహితులకి పెట్టటం హాబీ."

సాధ్వీమణి మాటలకి వైదేహి విరగబడి నవ్వింది. "ఇదేం హాబీ బాబూ! బ్రహ్మదేవుడు ఆడపిల్లని చేయ బోయి అబ్బాయిని చేశాడేమో కానీ, లేకుంటే ఈ రోజుల్లో

స్తాను." అని లేచి ఉత్తరం రాసేసి మర్చిపోకుండా మర్నాడు పోస్టు చేయాలని అనుకుని వచ్చి పక్కమీద వాలింది. అబ్బ ఈ ప్రక్కగదిలో యెవరన్నా గృహస్థువున్నా హాయిగా వుండేది కాలక్షేపం. అని విసుక్కుని అలా పనివున్నట్లుగా మెట్ల దగ్గరికి వెళ్ళినట్లు వెడుతూ మూర్తి గదివైపుకి చూసింది. మూర్తి శుభ్రంగా గుత్తివంకాయ కూరతో భోజనంచేసి ఆ కూర కొంత ఒక స్టీలు గిన్నెలో పెట్టి సాధ్వీమణికి కాబోలు తీసుకు వెడుతూన్నాడు. వైదేహి చటుక్కున ఇవతలకి తప్పుకుంది మెట్ల దగ్గరనుంచి. మూర్తి వెళ్ళినవాడు అర్ధగంట అయినా పైకి తిరిగి రాలేదు.

వైదేహి లోలోపల వుడికిపోతూ తన గదిలోకి వచ్చి పడుకున్నదే కాని నిద్రపట్టలేదు. ఈ బ్రహ్మచారి మహాశయుడికి ఆ సాధ్వీమణి తప్ప మరెవరూ మనుషుల్లా కన్పించరా! నేనే పలకరిస్తే! అవును. నేనే పలకరిస్తాను-దృఢనిశ్చయంతో కళ్ళు మూసుకుంది వైదేహి.

# 3

ఆదివారం మార్నింగ్ షోకి పాత పిక్చర్‌కి వెళ్ళి ఎండలో ఇంటికివచ్చి రిక్షావాడికి చిల్లరలేదనే నెపంతో గబగబా పైకివచ్చింది. కర్టెన్ గాలికి ఇటూ అటూ వూగుతూవుంది. లోపల మూర్తి ఏం చేస్తున్నాడో తెలియదు. చేత్తో తలుపు టిక్ టిక్‌న కొట్టింది రెండుసార్లు.

"ఏపనైనా ఆవేశంగా కాకు ఆలోచనతో చెయ్యటం అలవాటు చేసుకోవాలి వైదేహిగారూ"

"ఆ 'గారు' తీసి అవతల పారేయమని చెప్పాను మీరు వినటం లేదు"

"అలాగే" అంటూ వాకిలివైపు చూసి లేచినిల్చుని,

"సాధ్వీమణిగారా! రండి లోపలికి" అన్నాడు. సాధ్వీమణి మెల్లగా లోపలికి వచ్చింది. వైదేహి "నే వెళ్ళి వస్తాను" అంటూ మూర్తి వుండమని చెపుతున్నా వినక తన గదిలోకి వచ్చేసింది. అవతల గదిలోంచి ఏవేవో మాటలు అస్పష్టంగా విన్పిస్తున్నాయి. అవి వింటూ పోస్టుమెన్ విసిరిన కవరు తీసుకుని విప్పి చదువుకుంది.

ఈ నెల చాలా ఇబ్బందిగా వుంది గనుక డబ్బు ఎక్కువ పంపటానికి ప్రయత్నించమనీ, దుబారా ఖర్చులు చేసేప్పుడు ఇక్కడి పరిస్థితులు గుర్తుచేసుకోమనీ, తండ్రి రాసిన ఉత్తరం. ఉత్తరంలో అంతకిమించి మరే సంగతులూ వుండవని వైదేహికి తెలుసు. పండగ ఏదైనావస్తే శలవుపెట్టి రమ్మని రాయరు. 'వీలుంటే రా. కానీ డబ్బుమాత్రం ముందే పంపు' అని రాసే తల్లిని నమిలి మింగేయాలన్నంత కోపం వస్తూ వుంటుంది వైదేహికి. అసలు జీతం అంతా తనే ఖర్చుచేసుకుని హాయిగా వుండిపోతే వాళ్ళరోగం కుదురుతుంది అనే ఆలోచన వస్తూవుంటుంది అప్పుడప్పుడూ. కానీ తర్వాత స్థిమితంగా ఆలోచిస్తే గత్యంతరం లేకనే తల్లిదండ్రులు తన సంపాదన కోసం ఆశపడుతూన్నారనేది గుర్తుకొస్తుంది. ఊరికి వెళ్ళి వచ్చేస్తూ ఒకసారి యాభై రూపాయలు తండ్రి

